డిజిట్-మెరిట్



# 40,470

కోట్ల రూపాయలు

విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థల బలోపేతం కోసం తెలంగాణ సర్కారు చేసిన ఖర్చు.


థర్డ్ అంపైర్



బీసీల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతం. తెలంగాణలోని బీసీ గురుకులాలు కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తున్నాయి.

▪ జయప్రకాశ్ హెగ్డే,
కర్ణాటక బీసీ కమిషన్ చైర్మన్

థౌజండ్ వాలా..




కౌంట్ డౌన్ 24

హైదరాబాద్ | సోమవారం 6 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com

I



## ఐటీలో దూకుడు

కాంగ్రెస్ పార్టీ మాకు అధికారం అప్పజెప్పినప్పుడు సాఫ్ట్‌వేర్ ఎగుమతులు రూ.57,258 కోట్లు ఉండే. మా హయాంలో రూ.2,47,275 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు అవుతున్నాయి. ఐటీ రంగంలో మరింత ముందుకు దూసుకుపోతున్నాం. పాలనలో నిబద్ధత, క్రమశిక్షణ ఉంటేనే ఇది సాధ్యమైతది. ఏదీ ఆశించకుండా కృషి చేస్తేనే ఇలాంటి ఫలితాలు ఆవిష్కృతమవుతాయి.

▪ కేసీఆర్

Interview

# రేవంత్‌కు చుక్కలు చూపిస్తా!

**మొన్నటి వరకు కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా ఉండి.. ఇప్పుడు పార్టీ మారారు కారణం?**

**ముప్పయ్** ఏండ్లు కాంగ్రెస్ కార్యకర్తగా, పార్టీకి సేవలు చేశాను. ఆస్తులు అమ్ముకున్నా! సమయం, వయసు అన్నీ కాంగ్రెస్ కోసమే త్యాగం చేశాను. ఇప్పుడు రేవంత్‌రెడ్డి వచ్చి నా రాజకీయ జీవితం మీదనే దెబ్బ కొట్టాడు. ఇక ఆ పార్టీలో ఉండాలనిపించక బీఆర్ఎస్‌లో చేరాను.

ఫటాఫట్

**మీ సమరం కాంగ్రెస్‌తోనా? రేవంత్ రెడ్డితోనా?**

**పార్టీతో** కొట్లాడినా.. రేవంత్‌తో కొట్లాడినా ఒక్కటే కదా! ఒక్కటి మాత్రం ఫిక్స్ అయిన. రేవంత్‌కు చుక్కలు చూపిస్తా. రేవంత్ బాధితులు చాలామంది ఉన్నారు. వారందరితో కలిపి రేవంత్ బాధిత సంఘం పెడుతున్నా. ఇంకా చాలామంది కాంగ్రెస్‌లోంచి బయటకు వస్తారు. రెండువందల కార్లతో కొడంగల్‌లో రేవంత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తా. అతణ్ని ఓడించే తిరిగి వస్తా!



సంగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి

**ఈ ఎన్నికల్లో తామే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారుగా..**

**వందమాటలు** చెప్తరు.. కానీ, రియాలిటీ వేరే! ఆ విషయం వాళ్లకు కూడా తెలుసు. ఒక్కమాటలో చెప్పాలంటే కాంగ్రెస్ ఓటమికి బయటి మనుషులు అవసరం లేదు. రేవంత్‌రెడ్డి చాలు!

**పార్టీలో రేవంత్‌రెడ్డి నియంతృత్వం పెరిగిందా? లేక ఆయనతో పొసగని వాళ్లను దూరం పెడుతున్నారని అనుకోవచ్చా?**

**రేవంత్** పార్టీలో తాను చెప్పిందే వేదం అనుకుంటున్నడు. పార్టీలో తన బలం పెరిగే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను వాడుకున్నాడు. ఎన్నికలు దగ్గరికి వచ్చేసరికి వాళ్లందరినీ పక్కకు నెట్టి తన మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు సీట్లిస్తున్నడు.

**నిజంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బలం పెరిగిందా?**

**సహజంగా** రెండుసార్లు అధికారంలో ఉన్న పార్టీకి ప్రజల్లో కొంత వ్యతిరేకత ఉంటుంది. అయితే, బీఆర్ఎస్‌కు ఈ సూత్రీకరణ వర్తించదు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ముందు కాంగ్రెస్ పార్టీ గానీ, రేవంత్‌రెడ్డి గానీ నిలబడలేరు.

**ఫైనల్‌గా మీరు ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారు?**

**ప్రజలకు** చెప్పేందుకు మా నాయకుడు కేసీఆర్ ఉన్నారు. కానీ.. నేను రేవంత్ రెడ్డికి ఒక మాట చెప్పదలుచుకున్న. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క. నీకు చుక్కలు చూపిస్తా. కొడంగల్‌లో ఎట్ల గెలుస్తవో చూస్తా. కాస్కో!

▪ సుంకరి

ఖుల్లం ఖుల్లా



రాజ్యాంగ సంస్థలు కారాదు తోలుబొమ్మలు
రాజకీయ ప్రత్యర్థులపై విసురు విషపు అమ్ములు
దేశ ప్రగతి వెనుకకు తోసే చేతలు
ప్రజాతీర్పును పక్కదారి పట్టించే రీతులు

రాజకీయ కక్షతో రాజ్యాంగ ఉల్లంఘన
వ్యక్తిగత స్వార్థానికి వైషమ్యం ప్రేరేపణ
ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడిచే ఆచరణ
రాష్ట్రాల హక్కులపై నిస్సిగ్గుగ ఆక్రమణ

... దండమూడి శ్రీచరణ్



విశాల రెడ్డి · శ్రీచరణ్ · శ్రీనివాస్

అసలు ముచ్చట

# కాఫీలు, టీలు ఇస్తే..

# కంపెనీలు రావు

‘ప్రత్యేక రాష్ట్రమొస్తే హైదరాబాద్ ఆగమైతది.. కొట్లాటలైతయ్.. ఐటీ ధమాల్ అయితది.. ఆదాయం పడిపోతద’ని విమర్శించిన వాళ్ల నోళ్లు ఇప్పుడు మూతపడ్డాయి. ఐటీ గ్రోత్‌కు ‘తెలంగాణ మాడల్’గా ఎదిగింది. అంతర్జాతీయ సంస్థలకు హైదరాబాద్ రెండో అడ్డాగా మారింది. కంపెనీలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త కొలువులు లక్షల్లో పుట్టుకొస్తున్నాయి. ఆదాయమే కాదు ఆనందమూ నాలుగింతలైంది. ఇదంతా ఎలా సాధ్యమైంది? ఐటీ కారిడార్‌లో కలిసిన ఓ ఐదుగురు స్టార్టప్, ఐటీ, సర్వీస్, కంపెనీల నిర్వాహకుల అసలు ముచ్చట చదివేస్తే మీకు తెలుస్తుంది..

## ఐటీలో దేశానికి దిక్సూచిగా తెలంగాణ

- కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి బలం
- ఐటీ మినిస్టర్ కేటీఆర్ సూపర్బ్
- హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ పర్‌ఫెక్ట్
- అమెజాన్ టు లులు రాకకు కారణమదే

**విశాల రెడ్డి (ఐడెంటిసిటీ వ్యవస్థాపకురాలు):** తెలంగాణ ఏర్పడేనాటికి సమస్యలు చాలా ఉండే! వాటిని సాల్వ్ చేయడానికి ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చింది. తెలంగాణ సాధించడంలో చూపిన పట్టుదలే.. పాలనలో కనబడింది. పాలకులు ఐటీ డెవలప్‌మెంట్ గురించి ప్రత్యేకంగా శ్రద్ధ చూపారు.

**శ్రీనివాస్ మాధవం (ఎక్స్‌ప్రెస్ వ్యవస్థాపకుడు):** హా! ఉద్యమ సమయంలో కొంత అస్థిరత ఉన్నమాట వాస్తవమే! రేపు ఎలా ఉంటుందోనని అనుమానంతోనే 2014లో నేను హైదరాబాద్ వచ్చాను. కంపెనీ పెట్టాను. కొద్ది రోజుల్లోనే నా భయాలన్నీ పటాపంచలయ్యాయి. తెలంగాణలో మతకలహాలు లేవు. రాజకీయ ఘర్షణల్లేవ్. కర్ఫ్యూల్లేవ్. కంపెనీలు మంచిగా ఉన్నాయి. నా స్టార్టప్ బిజినెస్ బాగా నడుస్తున్నది.

**శ్రీచరణ్ లక్కరాజు (స్టుమాగ్ వ్యవస్థాపకుడు):** అవును! బెటర్ లైఫ్‌స్టైల్ ఉన్నచోటికే కంపెనీలు వస్తాయి. ఇక్కడ విద్యావంతులైన ప్రజలు ఉన్నారు. తెలంగాణ ఐటీకి కేటీఆర్ రూపంలో యంగ్ లీడర్‌షిప్ దొరికింది. అన్ని ప్రాంతాల ప్రజలను నిలుపుకొనేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో హైదరాబాద్ మేజర్ ఐటీ హబ్‌గా ఎదిగింది.

**విశాల:** కంపెనీల అధిపతులు టీలు, కాఫీలు ఇస్తే రారు. ఇక్కడ విద్య ఎలా ఉంది? విద్యా నైపుణ్యాలు ఎలా ఉన్నాయ్? క్వాలిటీ పీపుల్ ఉన్నారా? రోడ్ కనెక్టివిటీ ఇవన్నీ చూసుకుంటారు. కంపెనీలు నెలకొల్పే చోట ఉద్యోగులు ఉండేందుకు అద్దెకు దొరికే ఇండ్లు, నీళ్లు, సోషల్ లైఫ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సెక్యూరిటీ అన్నీ చూస్తారు. ముఖ్యంగా శాంతిభద్రతలు బాగుంటేనే సంస్థను నెలకొల్పడానికి ముందుకొస్తారు. మన దగ్గర ఇవన్నీ ఉండబట్టే.. ఆపిల్ నుంచి లులు వరకు ఇన్ని కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి. సేఫ్టీలో కూడా చాలామార్పు వచ్చింది. ఒకప్పుడు బస్‌స్టాపుల్లో నిల్చుంటే నరకం అనుభవించేవాళ్లం. ఆకతాయిలు పొద్దంతా అక్కడే ఉండి అసభ్యంగా బిహేవ్ చేసేవాళ్లు. వాళ్ల వల్గర్ కామెంట్స్ వినాల్సి వచ్చేది. ‘షీ టీమ్స్’ వచ్చాక ఊహించని మార్పు కనిపిస్తున్నది.

**శ్రీనివాస్:** మరో విషయం, దేశంలో ఐటీకి హైదరాబాద్‌లో ఉన్నంత అనుకూలత మరే నగరానికి లేదు. ఇక్కడ స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే పెట్టుబడులు వచ్చాయి. రాజకీయ అస్థిరత ఉంటే ఐటీలో ఈ రేంజ్ డెవలప్‌మెంట్ అయ్యేది కాదు!

**చిత్రాలీ శర్మ (వాట్ ఈజ్ మై గోల్ ఫౌండర్):** పెద్ద కంపెనీలే కాదు చిన్న చిన్న స్టార్టప్‌లకు కూడా హైదరాబాద్ బెస్ట్ సిటీ. ఐటీ మినిస్ట్రీ ప్రోత్సాహం బాగుంది. బెంగళూరు, ముంబయి కంటే హైదరాబాదే కంపెనీల స్థాపనకు అనుకూలమైనది.

**బసవ నాగదీప్ (ఐటీ ఉద్యోగి):** ఒకప్పుడు హైదరాబాద్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉండేది. ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. ట్రాఫిక్ తగ్గించడానికి పదుల సంఖ్యలో ఫ్లై ఓవర్లు వచ్చాయి. రోడ్లు రెండింతలు పెరిగినా ట్రాఫిక్ తగ్గలేదు. కొత్తగా వందల, వేల కంపెనీలు వచ్చాయి మరి! ఉద్యోగులు విపరీతంగా పెరిగారు. మరక మంచిదే అన్నట్టు.. ఉద్యోగులు పెరిగితేనే కదా ట్రాఫిక్ పెరిగేది.

**శ్రీనివాస్:** హైదరాబాద్‌ను సీమాంధ్రులు ఓన్ చేసుకున్నారు. ఆంధ్రా, తెలంగాణ అనే భేదం లేకుండా ఐటీ కారిడార్‌లో జీవిస్తున్నాం. మాది కడప. అయిదేండ్లు చెన్నైలో పని చేశా. కానీ, హైదరాబాద్ నా సొంతం అనే ఫీలింగ్. నాకు తెలంగాణ ప్రభుత్వం స్టార్టప్ గ్రాంట్ అయిదు లక్షలు ఇచ్చింది. తెలంగాణ వాళ్లు మమ్మల్ని మావాళ్లు అనుకుంటున్నారు. సీమాంధ్రులకు తెలంగాణ వాళ్లు మావాళ్లే!

**నాగదీప్:** మాది కృష్ణాజిల్లా నూజివీడు. నేను 2011లో హైదరాబాద్ వచ్చాను. అప్పుడు తెలంగాణ ఉద్యమం బలంగా ఉంది. హాస్టల్స్‌లో తెలంగాణ, ఆంధ్ర చర్చలు రచ్చరచ్చగా సాగేవి. కొంతమంది తెలంగాణ యువకులు చాలా ఉద్వేగంతో మాట్లాడేవాళ్లు. వారి మాటల్లో న్యాయం ఉందనిపించేది. ఎంత ఆవేశంగా మాట్లాడినా.. ఏనాడూ వ్యక్తిగతంగా ఎవరినీ లక్ష్యం చేయలేదు. అంతెందుకు నేను అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని తెలంగాణ ప్రాంతీయుడే. నా ఉద్యోగానికీ, జీవితానికీ ఏ ఇబ్బందీ లేకుండా హైదరాబాద్ ప్రేమను పంచింది.

**శ్రీచరణ్:** మాటలు చెప్పినంత తేలిక కాదు.. అభివృద్ధి అంటే! బెంగళూరును బైపాస్ చేసి దూసుకుపోతున్నం. తెలంగాణ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు బెస్ట్ మాడల్. టీఎస్ ఐపాస్ వల్ల కంపెనీలు పెట్టేవాళ్లకు ఇబ్బందుల్లేకుండా పోయాయి. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్ మన నగరాన్ని సెకండ్ హబ్‌గా మార్చుకుంటున్నాయంటే ప్రౌడ్‌గా ఉంది.

**విశాల:** ఇన్‌ఫ్రా డెవలప్ చేసినంత మాత్రాన సరిపోదు. మంచి పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) కూడా ఉండాలి. పెట్టుబడులను ఆకర్షించేందుకు మినిస్టర్ కేటీఆర్ అంతర్జాతీయ రోడ్ షోలకు వెళ్తున్నారు. సమావేశాలకు పోతున్నారు. మీకు కావాల్సిన వనరులు మా దగ్గర ఉన్నాయని నమ్మకంగా చెప్పడం వల్లే హైదరాబాద్‌కు ఇన్ని కంపెనీలు వచ్చాయి. పీఆర్‌లో తెలంగాణ నంబర్ వన్.

**శ్రీచరణ్:** ఐటీ రంగం గురించి ఏ పార్టీ మ్యానిఫెస్టోల్లో కనిపించట్లేదు. ఏదో చేస్తామని హామీ ఇవ్వడానికి ఏమీ లేదు. ఇప్పుడున్న ప్రభుత్వం అన్నీ చేసింది. కాబట్టే వేరే వాళ్లకు మాట్లాడే అవకాశమే లేకుండాపోయింది. తెలంగాణలో ఆంధ్రావాళ్లు గతంలోకంటే కంఫర్టబుల్‌గా ఫీలవుతున్నారు.

**శ్రీనివాస్:** ఐటీ మినిస్టర్ కేటీఆర్ ప్లేస్‌లో మరొకరిని ఊహించుకోలేం. ఆయన స్థానాన్ని భర్తీ చేసేవాళ్లు లేరు. స్టార్టప్‌లకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో కేటీఆర్ ముద్ర చెరిగిపోదు. ఆయన్నెవరూ రీప్లేస్ చేయలేరు. ఓటుంటే.. డౌటే లేదు. బీఆర్ఎస్‌కే వేసేవాడిని.

**ఇవీ ఐటీ కారిడార్‌లో వినిపిస్తున్న మాటలు. ఇవి జస్ట్ స్టేట్‌మెంట్లు కాదు.. పదేండ్ల తెలంగాణలో వాళ్ల అనుభవాలు. ఐటీలో తెలంగాణ తగ్గేదే.. లే అని నిరూపిస్తున్న నిఖార్సైన అభిప్రాయాలు!**

... నాగవర్ధన్ రాయల

ఎటమటం!

## ఏంటమ్మా.. మళ్లా ఒకసారి చెప్పు!

**ఏదీ...** మళ్లీ ఒకసారి చెప్పు....మేము రమ్మంటేనే తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చావా? అని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కార్యకర్తలు నిలదీసినంత పని చేసారు. అసలు ఎవన్ని అడిగి బీజేపీలోకి పోయినవ్...ఇప్పుడు ఎవన్ని అడిగి మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చినవ్? పై నుంచి మీరు రమ్మంటేనే వచ్చినని రువాబ్ ఒకటి... అంటూ చోటా మోటా నాయకులు కూడా ఏ మాత్రం తగ్గకుండా రెచ్చిపోయారు. ‘అరే...ఏదైనా ఉంటే మనం... మనం మాట్లాడుకుందాం...గట్టిగా మాట్లాడకుండ్రా బై...గోడలకు చెవులుంటయ్. గిదిగిట్ల బీఆర్ఎస్ లీడర్ల చెవిల గనుక పడిందనుకో...నా బతుకు బస్టాండే’ అని రాజగోపాల్‌రెడ్డి పూర్తిగా తగ్గి కాళ్ల బేరానికి వచ్చారు. ఏదో అప్పుడు పోవాలని అనిపించింది పోయిన...మళ్లీ రావాలని అనిపించింది వచ్చిన...వంద శాతం నాదే తప్పు... అయిందేదో అయింది...ఇక నేను ఎక్కడికి పోను. మీకు ఏమి కావాల్నో అడుగుండ్రి...తీసుకోండి. అంతేకానీ గప్పుడెందుకు పోయినవ్...ఇప్పుడెందుకు వచ్చినవ్ అనే మాటలు బంద్ చేయిండ్రి... అప్పుడు గిచ్చలేదా...కొట్టలేదా? అనే ముచ్చట్లు ఇక నుంచి నేను బంద్ జేస్తా...మీరు కూడా బంద్ జేయిండ్రి...సరేనా...! (ఎట్టకేలకు రాజీపడిన రాజ్‌గోపాల్‌రెడ్డి) .

• వెల్జాల

సామాన్యుల మాట



## జీతంతోపాటు స్పీడూ పెరిగింది!

ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంగా మూడేండ్ల కింద చేరిన. మొదట్ల రూ.16,500 జీతం వచ్చేది. మా ఆయన వ్యవసాయం చేస్తడు. నాకు బైక్ లేకుండె. బస్సులల్ల పీహెచ్‌సీకి, సబ్‌సెంటర్‌కు పోయిరావాల్నంటే కష్టం అయితుండె. వ్యాక్సిన్లు, మందులు, రికార్డులు మోయడం కష్టమయ్యేది. బస్సుల పోవాలె కాబట్టి దవాఖానకు ముందే బయలుదేరాల్సి వస్తుండె. ఇంటికొచ్చేసరికి ఆలస్యమయ్యేది. ఎంత కష్టమైనా జాబ్ వదులుకోవద్దనుకున్నా. సీఎం కేసీఆర్ మా జీతాలను పెంచిండు. ఇప్పుడు నెలకు రూ.27 వేలు వస్తున్నయి. రెండు నెలలకే యాక్టివా కొనుక్కున్న. ఇప్పుడు టైమ్‌కు డ్యూటీకి పోతున్న. టైమ్‌కు ఇంటికి వస్తున్న.

• జంగిటి మమత,
ఏఎన్ఎం, రామక్కపేట, సిద్దిపేట